**29.07.2020**

**తాడేపల్లి**

**ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో అటవీ శాఖ రూపొందించిన పోస్టర్స్, బ్రోచర్ విడుదల చేసిన సీఎం శ్రీ వైఎస్ జగన్.**

**పులుల సంరక్షణ మరియు వాటి ఆవాసాల పరిరక్షణ కోసం చేపడుతున్న చర్యలను ముఖ్యమంత్రికి వివరించిన అటవీ శాఖ అధికారులు**

**3727.82 చ.కి.మీ.ల విస్తీర్ణంతో నాగార్జునసాగర్–శ్రీశైలం టైగర్ రిజర్వు ఫారెస్టు దేశంలోనే అతిపెద్దదని, ప్రపంచ వ్యాప్తంగా పులులు సంఖ్య నానాటికీ తగ్గిపోతున్నా మన రాష్ట్రంలో చేపడుతున్న సంరక్షణ చర్యల వల్ల పులులు సంఖ్య పెరిగిందని అటవీశాఖ అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం ఈ టైగర్ రిజర్వు ఫారెస్టులో 60 పులులు ఉన్నాయని... ఒకవైపు ప్రపంచ వ్యాప్తంగా పులులు సంఖ్య తగ్గుతున్నా మన రాష్ట్రంలో ఈ సంఖ్య పెరగిందన్నారు. పులుల రక్షణ అటవీ వన్యమృగాల సంరక్షణలో నాగార్జునసాగర్–శ్రీశైలం రిజర్వు ఫారెస్టులో ఉన్న ఆదిమ చెంచు తెగలు వారు గొప్ప పాత్ర పోషిస్తున్నారని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు.**

**నాగార్జునసాగర్–శ్రీశైలం టైగర్ రిజర్వు నిర్వహణలో చెంచుల సహకారంతో సమర్ధవంతమైన మానవవనరుల నిర్వహణకు గాను భారత ప్రభుత్వం, నేషనల్ టైగర్ కన్సర్వేషన్ అథారిటీ వారు ఎక్సెలెన్స్ అవార్డును ప్రధానం చేశారని సీఎంకు వివరించారు.**

**ఈ సందర్భంగా అంతరించిపోతున్న పులుల జాతిని సంరక్షించడానికి అటవీ శాఖ అధికారులు తీసుకుంటున్న ప్రత్యేక కృషిని సీఎం శ్రీ వైఎస్ జగన్ అభినందించారు.**

**ఈ సమావేశంలో నీరబ్‌కుమార్ ప్రసాద్, (అటవీ, పర్యావరణ శాఖ స్పెషల్ సిఎస్) ఎన్. ప్రతీప్ కుమార్ (ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్), అటవీ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు**